25.02.2016

**శ్రీ ప్రతాప వెంకటసుబ్బారాయుడు గారికి,**

నమస్తే

**‘బాలభారతం’** కోసం కథను పంపినందుకు కృతజ్ఞతలు. రాజయ్యేందుకు తెలివితేటలు, సమయస్ఫూర్తి అర్హతలుగా ఉండాలి కాని, భారీ ఆకారం కాదని చిట్టెలుక పాత్రద్వారా రుజువుచేస్తూ మీరు రాసిన కథను **‘సర్పాపురం కబుర్లు’** శీర్షికతో మార్చి 2016 సంచికలో ప్రచురించాం. అందుకు గౌరవ పారితోషికంగా రూ.500/- ఆన్‌లైన్ ద్వారా మీ బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నాం. ఈ లేఖతో పాటు బాలభారతం ప్రతిని కూడా పంపుతున్నాం. స్వీకరించగలరు.

నేటి బాలల సంపూర్ణ వికాసమే ధ్యేయంగా వెలువడుతున్న బాలభారతం పత్రికపై మీ సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాం...

మీ సహకారం నిరంతరం కొనసాగుతుందని ఆశిస్తూ...

కృతజ్ఞతలతో
మీ

**విష్ణు చైతన్య జాస్తి**

రామోజీ ఫౌండేషన్
రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాదు - 501 512.
ఫోన్: 08415 246 888, ఈ-మెయిల్: bb@ramojifoundation.org


కథ - ప్రతాప వెంకట సుబ్బారాయుడు
బొమ్మలు -
ఓ అడవిలో లుకిమి అనే ఎలుక ఉండేది
ఎప్పటికైనా ఈ అడవికి నేనే రాజుని. ఇక్కడంతా నేను చెప్పినట్టు నడుచుకోవాలి..
అడవిలో ఇష్టమొచ్చినట్లు తిరగడం ప్రమాదం. పిల్లుల కంటపడితే నోట కరుచుకుపోతాయి. జాగ్రత్తగా ఉండు...
ఆకారంలో చిన్నదైతే అందరికీ భయపడాలా? రాజుకి తెలివితేటలు ఉండాలి కానీ... భారీ ఆకారం కాదు
ఓ రోజు పట్నంనుంచి లుకుమి అత్త సుమిత వచ్చింది.
రాజు అవ్వాలంటే ఏదైనా సాహసం చెయ్యాలి. ఒట్టి ప్రగల్భాలు పలకడం కాదు..
సరే అత్తా.. ఏంచెయ్యాలో చెప్పు
హ్హా.. హ్హా.. రాజంటే ఏనుగెక్కి తిరగాలి. కనీసం ఆ పని చెయ్యగలవా నువ్వు..?
నిజమే.. అత్త చెప్పినట్లు ఎలాగైనా ఏనుగెక్కి తిరగాలి. నేనే రాజునని అంతా పొగడాలి. ఇప్పుడేం చెయ్యాలబ్బా?


ఓ రోజు కొంతమంది వేటగాళ్లు గోతులు తవ్వి వాటిమీద చెట్లకొమ్మలు, ఆకులు పరుస్తున్నారు. లుకిమి అదంతా దూరం నుంచి చూసింది..
అరె.. ఇదంతా ఏనుగుల కోసమే..! వాటికి ఈ సంగతి చెప్పి ఎలాగైనా నేను కాపాడాలి..
ఈ గోతుల చుట్టూ ఎర్రని కాగితం పూలను గుర్తు కోసం చల్లండి. ఈలోగా నేవెళ్లి ఏనుగులకి ఈ కుట్ర గురించి చెప్పి వస్తా.
నిజమా! మనుషులెంత స్వార్థపరులో కదా! ఇంతకుముందూ ఇలాగే మాలో కొందర్ని తీసుకుపోయారు. మేమంతా నీకు రుణపడి ఉంటాం.
వేటగాళ్లు గోతి చుట్టూ ఎర్రపూలు చూసి ఆశ్చర్యపోయారు.
ఇప్పుడు ఒక్కసారి చుట్టుముట్టి ఘీంకరిద్దాం..
ఘీంకారాలకు జడిసి వేటగాళ్లు గోతిలో పడ్డారు.
తమ ప్రాణాలు కాపాడిన లుకిమిని ఒక ఏనుగు తొండంతో అందుకుని మీద కూర్చోబెట్టుకుని ముందుకు సాగింది. మిగతా ఏనుగులన్నీ తొండాలతో లుకిమి మీద పూలు జల్లుతూ అనుసరించాయి.
లుకిమి ఆకారంలో చిన్నదే కావచ్చు... కానీ తెలివితేటలతో మనల్ని రక్షించింది..! ఎప్పటికైనా అడవికి నాయకత్వం తనదే..
నాకు భలే ఆనందంగా ఉంది!